తెలంగాణ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన శాఖ –"తెలంగాణ తల్లి"– ఆమోదము – ఉత్తర్వుల జారీ.

---

సాధారణ పరిపాలన (పొలిటికల్.బి) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం: 1946 తేదీ: 09/12/2024

ఉత్తర్వు:-

తెలంగాణ రాష్ట్ర బహుజనుల పోరాట పటిమను, సాంస్కృతిక, సాంప్రదాయ, వ్యవసాయ పద్ధతులను, శ్రమించే జీవనశైలిని మరియు భావితరాలకు స్ఫూర్తిని కలిగించే ఒక చిహ్నంగా "తెలంగాణ తల్లి" ఉండాలని ప్రభుత్వం భావించింది.

2. తదనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది చిత్రంలో చూపిన రూపురేఖలు కలిగిన విగ్రహాన్ని "తెలంగాణ తల్లి"గా, డిసెంబరు 9వ తేదీ, 2024 నాడు ఆమోదించడమైనది.



3. పై చిత్రం ఈ క్రింద పేర్కొన్న రూపు రేఖలను, వర్ణనను కలిగి ఉంది:

"తెలంగాణ తల్లి సాంప్రదాయ స్త్రీమూర్తిగా ప్రశాంత వదనంతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చని చీరలో, సాంప్రదాయ కట్టుబొట్టుతో, మెడకు కంటె, గుండు పూసల హారం, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చెవులకు బుట్టకమ్మలు, ముక్కుపుడకతో మధ్య వయస్సు స్త్రీమూర్తిలా హుందాగా ఎంతో స్ఫూర్తిదాయకంగా రూపొందించబడి, కుడిచేతితో అభయాన్నిస్తూ, ఎడమచేతిలో సాంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు మన ప్రాంతీయ వ్యవసాయ సంస్కృతికి చిహ్నంగా చూపించబడ్డాయి."

4. పైన పేర్కొనబడిన "తెలంగాణ తల్లి" మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక. కాబట్టి, తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గాని, వేరేవిధంగా చూపించడం గాని నిషేధించడమైనది. తెలంగాణ తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ ప్రదేశాలలో గాని, ఇతర ప్రదేశాలలో గాని, ఆన్ లైన్లో గాని, సామాజిక మాధ్యమాలలో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరచడం నేరంగా పరిగణించబడుతుంది.

5. ఇకముందు ప్రతి సంవత్సరము డిసెంబర్ 9వ తేదీనాడు, రాష్ట్రవ్యాప్తంగా "తెలంగాణతల్లి అవతరణ ఉత్సవం"గా రాష్ట్ర, జిల్లా, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తగినవిధంగా అధికారిక కార్యక్రమంగా జరుపుకోవాలని నిర్ణయించడమైనది.

6. ప్రభుత్వం ఈ క్రింది నోటిఫికేషన్ను, రాష్ట్ర ప్రభుత్వ అసాధారణ గెజిట్ నందు తక్షణమే ప్రచురించుటకు ఆదేశించడమైనది.

నోటిఫికేషన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది చిత్రంలో చూపిన రూపురేఖలు కలిగిన విగ్రహాన్ని "తెలంగాణ తల్లి"గా, డిసెంబరు 9వ తేదీ, 2024 నాడు ఆమోదించడమైనది.



2. పై చిత్రం ఈ క్రింద పేర్కొన్న రూపు రేఖలను, వర్ణనను కలిగి ఉంది:

"తెలంగాణ తల్లి సాంప్రదాయ స్త్రీమూర్తిగా ప్రశాంత వదనంతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చని చీరలో, సాంప్రదాయ కట్టుబొట్టుతో, మెడకు కంటె, గుండు పూసల హారం, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చెవులకు బుట్టకమ్మలు, ముక్కుపుడకతో మధ్య వయస్సు స్త్రీమూర్తిలా హుందాగా ఎంతో స్ఫూర్తిదాయకంగా రూపొందించబడి, కుడిచేతితో అభయాన్నిస్తూ, ఎడమచేతిలో సాంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు మన ప్రాంతీయ వ్యవసాయ సంస్కృతికి చిహ్నంగా చూపించబడ్డాయి."

3. పైన పేర్కొనబడిన "తెలంగాణ తల్లి" మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక. కాబట్టి, తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గాని, వేరేవిధంగా చూపించడం గాని నిషేధించడమైనది. తెలంగాణ తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ ప్రదేశాలలో గాని, ఇతర ప్రదేశాలలో గాని, ఆన్ లైన్లో గాని, సామాజిక మాధ్యమాలలో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరచడం నేరంగా పరిగణించబడుతుంది.

4. ఇకముందు ప్రతి సంవత్సరము డిసెంబర్ 9వ తేదీనాడు, రాష్ట్రవ్యాప్తంగా "తెలంగాణతల్లి అవతరణ ఉత్సవం"గా రాష్ట్ర, జిల్లా, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తగినవిధంగా అధికారిక కార్యక్రమంగా జరుపుకోవాలని నిర్ణయించడమైనది.

(తెలంగాణ గవర్నరు గారి ఉత్తర్వు మేరకు, వారి పేరిట)

శాంతి కుమారి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

అందరు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు / ముఖ్య కార్యదర్శులకు / కార్యదర్శులకు.

సచివాలయంలోని అన్ని ప్రభుత్వశాఖలకు, అందరు ప్రభుత్వశాఖాధిపతులకు.

అందరు జిల్లా కలెక్టర్లకు.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, తెలంగాణ, హైదరాబాద్.

గవర్నరు గారి ముఖ్యకార్యదర్శి గారికి, రాజ్ భవన్, హైదరాబాద్.

కమిషనర్, ప్రింటింగ్, స్టేషనరీ శాఖ, చంచల్ గూడ, హైదరాబాద్ – రాష్ట్ర గెజిట్ లో ముద్రణ కొరకు.

ప్రతులు

గౌరవ ముఖ్యమంత్రి గారి ముఖ్య కార్యదర్శి వారికి.

గౌరవ ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక శాఖ) గారి అంతరంగిక కార్యదర్శి వారికి.

అందరు మంత్రుల అంతరంగిక కార్యదర్శులకు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి అంతరంగిక కార్యదర్శి వారికి.

స్టాక్ ఫైల్ / స్పేర్ కాపీలు

// ఉత్తర్వు మేరకు పంపడమైనది //

Aysha Nusrath

విభాగ అధికారి